క్లుప్తంగా

ఎస్పీని కలిసిన బీజేపీ నాయకులు


ఎస్పీతో బీజేపీ నాయకులు

జగిత్యాల క్రైం: గొల్లపల్లి మండలానికి చెందిన బీజేపీ నాయకులపై కొంత మంది దాడి చేయగా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం రాత్రి బీజేపీ రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సీపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, ఎర్ర శ్రీను, అరుణ్‌కుమార్, బొశెట్టి ప్రభాకర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న చైర్మన్

కథలాపూర్: మండలంలోని సిరికొండ, తక్కళ్ల పెల్లి గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి సోమవారం ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కందరి జీవన్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల నరేశ్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, రాజు, లింగం గౌడ్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభ విజయవంతం చేయాలి


ప్రచారం చేస్తున్న నాయకులు

రాయికల్: ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేశ్ యాదవ్ కోరారు. మండలంలోని చింతిలూరు, బషీర్‌పల్లి గ్రామాల్లో సోమవారం సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ కో–ఆర్డినేటర్ తురగ శ్రీధర్‌రెడ్డి, గ్రామ నాయకులు ముద్దం నారాయణ, రవిగౌడ్, నర్సయ్య, రాజు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


నీటిని పంపిణీ చేస్తున్న ఆర్టీసీ డీఎం కల్పన

జగిత్యాలటౌన్: పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో భగవాన్‌శ్రీసత్యసాయి సేవాసమితి ఆధర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆర్టీసీ డీఎం కల్పన, సత్యసాయి సేవాసమితి కన్వీనర్ బట్టు రాజేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్, ప్రతినిధులు లక్ష్మీనారాయణ, విద్యాసాగర్, తాటిపర్తి దశరథ రెడ్డి, ఠాకూర్ నారాయణసింగ్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం


భోజనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల: సన్నబియ్యం పథకం పేదలకు ఎంతో ఉపయోగంగా ఉందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని ద్యావనపెల్లి గంగ ఇంటిలో కృష్ణారావు సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతీ హామీని అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ గౌడ్, కొంతం రాజం, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత,నాయకులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ శోభాయాత్ర ర్యాలీ


మల్యాలలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


రాయికల్ లో నివాళి అర్పిస్తున్న నాయకులు

ఘనంగా అంబేద్కర్ జయంతి

జగిత్యాలరూరల్/జగిత్యాలటౌన్/జగిత్యాలజోన్/ కోరుట్ల/కోరుట్ల రూరల్/రాయికల్/ఇబ్రహీంపటఌం/మల్లాపూర్/కథలాపూర్/మేడిపల్లి/పెగడపల్లి/బుగ్గారం/సారంగాపూర్/మల్యాల: అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం,పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన, అంబేద్కర్, బహుజన, దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


మల్లాపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు


బుగ్గారంలో నివాళి అర్పిస్తున్న నాయకులు



అంబేద్కర్ చిత్రపటానికి ఎస్పీ,పోలీసుల నివాళి


పెగడపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


ధర్మపురిలో మాట్లాడుతున్న విప్ లక్ష్మణ్‌కుమార్


సారంగాపూర్‌లో నివాళి అర్పిస్తున్న ఎస్సై, నాయకులు


మేడిపల్లి లో పూలమాల వేస్తున్న నాయకులు


కోరుట్ల లో నివాళి అర్పిస్తున్న నాయకులు


గొల్లపల్లిలో నివాళి అర్పిస్తున్న కేజీబీవీ విద్యార్థినులు


అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో..

అధ్వానంగా రహదారి

బుగ్గారం: మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. జాతీయ రహదారి వద్ద గల ఎక్స్ రోడ్డు నుంచి గ్రామంలోకి వెళ్లే వరకు పలు చోట్ల గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికే పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: భోగ సతీశ్
ఆర్‌అండ్‌బీ ఏఈ : 9515124563

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

మందు బాబులకు అడ్డాగా రైతు వేదికలు


రైతు వేదిక ఆవరణలో బీర్ సీసాలు

పెగడపల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఎల్లాపూర్, నంచర్ల, నందగిరి గ్రామాల శివార్లలో నిర్మించిన రైతువేదిక భవనం, మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్ ఆవరణ రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు, మందు బాబులకు అడ్డాగా మారాయి. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి రైతుల కోసం నిర్మించిన ఈ భవనాల నిర్వహణ కొరవడింది. దీంతో రాత్రి వేళ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. మార్కెట్ అధికారులు కూడా పట్టించుకోక పోవడంతో మందుబాబులు మద్యం బాటిళ్లు పగులగొడుతూ విధ్వంసం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మందుబాబులు రెచ్చిపోతున్నా పోలీసులు కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. బహిరంగంగా మద్యం తాగే ప్రాంతాలపై పోలీసులు ఓ కన్నేసి ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

కొండాపూర్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం


కంటిని పరీక్షిస్తున్న డాక్టర్

మేడిపల్లి: మండలంలోని కొండాపూర్‌లో పద్మశాలీ కల్యాణ మండపంలో సోమవారం జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన 132 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 46 మందిని కంటి ఆపరేషన్ కోసం రేకుర్తికి తరలించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజేషన్ మేన్నేని కిరణ్ రావు, అనుమల్ల విలాస్, ద్యావనపెల్లి అభిలాష్, అధ్యక్షులు వినోద్ కుమార్, కార్యదర్శి గుండేటి గంగాధర్, క్యాషియర్ వడ్లగట్ల శంకర్, జీపీ కార్యదర్శి ఇషాక్, సభ్యులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం


విజయ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

కోరుట్ల: కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బైరి విజయ్‌ను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సోమవారం సన్మానించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, నాయకులు ఫయాం, సజ్జు, పలువురు న్యాయవాదులు, నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో ఘనంగా విష్ పూజలు


పూజలు చేస్తున్న నాయకులు

ధర్మపురి: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం విష్ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు పెండ్యాల బాలకృష్ణశర్మ, రాజేష్‌శర్మ మంత్రోచ్చారణలతో స్వామివారికి అభిషేకం తదితర పూజలను నిర్వహించారు. అదే విధంగా స్థానిక బోజ్జవారి గద్దె వద్దనున్న శివాలయంలో మహా రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు.

గుడికి తాళం వేసిన వ్యక్తిపై ఫిర్యాదు

జగిత్యాల: అర్చకుల మధ్య వివాదం చోటుచేసుకుని.. జిల్లా కేంద్రంలోని గుట్టరాజేశ్వరస్వామి ఆలయానికి తాళం వేయడం వివాదాస్పదంగా మారింది. నిరంజన్ అనే వ్యక్తి గుడి తాళాలు బలవంతంగా లాక్కుంటున్నారని, తనను బెదిరిస్తున్నారని వ్యవస్థాపక ధర్మకర్త అర్చకుడు జగదీశ్వర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గుడిలో పూజలు చేయకుండా తాళం వేస్తున్నారని ఆరోపించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

కోరుట్ల రూరల్: మండలంలోని సంగెంలో నూతనంగా నిర్మించే సీసీరోడ్డు పనులకు సోమవారం కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో ఈ రోడ్డు పనులు చేడుతున్నారు. కార్యక్రమంలో నాయకులు వై.రాంచందర్ రావు,జక్కని గణేష్, చెప్యాల నర్సయ్య, పోతుగంటి శంకర్, తీగల మహేష్, ముంజ రాజం, వల్లకొండ నవీన్ మహేశ్,తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామంలో సోమవారం రూ. 5 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులు ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చొరవతో ఈ నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు.

ఆ మాస్టారుతో 42 ఏళ్ల అనుబంధం


హెచ్‌ఎం శంకర్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కోరుట్ల రూరల్: ఆ మాస్టారుకు ఆ గ్రామంతో 42 ఏళ్లుగా బంధం పెనవేసుకుంది. మొదటి సారి ఉపాధ్యాయుడిగా ఆ గ్రామ పాఠశాలలోనే తన ప్రస్థానాన్ని ప్రారంభించి పదోన్నతులు, బదిలీల్లో భాగంగా ఇతర పాఠశాలల్లో పనిచేసినప్పటికీ ఆ గ్రామంపై మమకారాన్ని వీడలేదు. తను పాఠాలు చెప్పిన విద్యార్థులను మరచి ఉండలేదు. ఎంతో మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారు. గత నెల 31న ఉద్యోగ విరమణ పొందారు. తాము ఈ స్థాయికి రావటానికి కారణమైన ఉపాధ్యాయుడికి ఏమైనా చేయాలని ఆలోచించి, సుమారు 200 మంది పూర్వ విద్యార్థులు ఆయనకు జీవిత కాలం గుర్తుండిపోయే విధంగా ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు.

కోరుట్లకు చెందిన నల్ల శంకర్ మండలంలోని సంగెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో 1983 లో ఉపాధ్యాయుడిగా జాయినయ్యారు.1991 వరకూ అక్కడనే పని చేయగా పదోన్నతిపై వేరే చోటుకు బదిలీపై వెళ్లారు. తను పని చేసిన కాలంలో ఎంతో మంది విద్యార్థులను గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలల్లో సీట్ల కోసం పరీక్షలు రాయించి చేర్పించారు. నల్ల శంకర్ సహకారంతో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందగా, పూర్వ విద్యార్థులంతా కలిసి ఆదివారం రాత్రి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో గంగుల నరేశం, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాల సంఘం మల్లాపూర్ అధ్యక్షుడిగా రాములు

మల్లాపూర్: మాల సంఘం మల్లాపూర్ అధ్యక్షుడిగా ఉయ్యాల రాములును సోమవారం ఆ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మల్లాపూర్‌లో సమావేశమైన మాల సంఘం సభ్యులు నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకుని ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా జూపాక నర్సయ్య, కోశాధికారిగా దేవాల గోపి, కార్యవర్గసభ్యులుగా ఎన్నం రాజేందర్, ముద్దం నరేశ్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మెట్‌పల్లి: పట్టణంలోని టౌన్–2 పరిధిలోని ఎస్సారెస్పీ క్యాంపు తదితర ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవి తెలిపారు.

అలరించిన వీడ్కోలు హంగామా

కోరుట్ల: పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూలతులను అలరించాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, ప్రిన్సిపాల్ కిరణ్, బట్టు హరికృష్ణ, చీటి సత్యంరావు, కృష్ణా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో గావ్-భస్తీ చలో అభియాన్


మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

మేడిపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వ ఆకృత్యాలను ప్రజల్లో ఎండగడతామని బీజేపీ నాయకులు అన్నారు. గావ్-భస్తీ చలో కార్యక్రమంలో భాగంగా మేడిపల్లిలో కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కరీంనగర్ కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి కారంద్ల మధుకర్, మాజీ సర్పంచ్‌లు చిట్యాల సురేష్, మామిడి దర్మారెడ్డి, కొప్పెరా లింగరెడ్డి, గోస్కీ మదు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భోజనం పెట్టకుండా అవమానించారని పోలీసులకు ఫిర్యాదు

కోరుట్లరూరల్: మండలంలోని అయిలాపూర్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో తనకు భోజనం పెట్టకుండా గ్రామానికి చెందిన మారంపెల్లి శంకర్ బయటకు పంపించి అవమానించారని అదే గ్రామానికి చెందిన బంగారి మురళి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏడాదికాలంగా తమ కుటుంబాన్ని కులసంఘం నుంచి మారంపెల్లి శంకర్, లింగంపల్లి రాజం అనే పెద్ద మనుషులు కుల బహిష్కరణ చేశారని, తన ఇంట్లో జరిగే శుభకార్యాలకు ఎవరినీ రానివ్వడం లేదని పేర్కొన్నాడు. తనను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని కోరారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
జగిత్యాల : సంపత్ - 9676406002
ధర్మపురి : వెంకటేష్ - 8008019205
కోరుట్ల : సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899